
# ఆమె కథ ముగిసింది

'ప్రవీణ్‌సుశ్రీ'



"ఏమే! అనూ!" 'మహాలక్ష్మి' ని చూ పారిపోయొచ్చావటగా! మా అక్క ఇంట్లో అడుగుపెడుతూ అన్న ఈ మాటలు నిద్రావస్థ పడుతున్న నన్ను తట్టి లేపాయి.

అపుడే విజయవాడ నుండి రావడం పై రాత్రంతా నిద్రలేని కారణంగా బాగా అ పోయాను. ఈజీ చైర్లో కూలబడ్డానో లేదో ని నన్ను ఆవరించాలనుకుంది.

"అను" అంటే "అనూరాధ. మా అక కూతురు...మేమందరం ముద్దుగా అల్లా పిలుస్తా

ఈజీ చైర్‌లోంచి లేచి బయటకు వచ్చా అక్కయ్య నన్ను చూచి ఆనందాశ్చర్యాల్లో ము పోయింది.

"ఏం! తమ్ముడూ ఎపుడు రావడం? ఇం దగ్గర అందరూ కులాసానా" - అక్క.

"అందరూ బాగానే వున్నారక్కా...మరి బా య్యేదే - నేను.

'వారు మొన్ననే క్యాంపుకి వెళ్ళారు. ఒ వారం వరకూ రారట.' - అక్క

'అక్కయ్యా' మరి డ్యూటీకి వెళ్ళావుగదా - నేను.

'మరి మధ్యలో ఎందుకొచ్చావనిగదా నీ ప్రశ్న' 'మహాలక్ష్మి అని ఒక అమ్మాయి ఈమధ్య ఆస్పత్రిలో చేరిందిలే, పాపం! ఆ అమ్మాయి పరిస్థితి ఏమీ బాగోలేదు. 'అను' విన్న ఆ అమ్మాయి దగ్గరకు వెళ్ళిందట. మహాలక్ష్మి ఏదో మాట్లాడుతూ మధ్య అలా దీన్ని కన్నార్పకుండా చూసిందట మరి దీనికేమో భయం పుట్టవుండవచ్చు, పరుగెత్తుక వచ్చేసిందట' 'ఏమే అనూ' చెప్తున్నదల్లా మధ్యలో ఆపి అనూరాధ వేపు తిరిగి అంది అక్కయ్య.

'మహాలక్ష్మి'... మహాలక్ష్మి' ... ఎవరిమె?' నాలోనా! మ స్తిష్కంలో మసలుతూంది. నా మన స్సాగరంలో మెదలుతూంది, ఎక్కడో ఈ పేరు విన్న జ్ఞాపకం!

ఈ సందిగ్ధావస్థలో సతమత మయ్యేకన్నా అడిగేస్తే పోలా అనిపించింది నాకు.

'అక్కయ్యా!... ఈ మహాలక్ష్మి ఎవరు?'... నేను.

"ఏరా! తమ్ముడూ, అల్లా అడిగావేం? నీకి యమ్మాయి ఏమన్నా తెలుసునేమిట్రా? II వి. ఎ నేమో చదువుతూంది అవునా? అన్నట్లుగా చెపుతున్నదల్లా అర్ధోక్తిలో ఆపి నన్నే విశ్చల దృష్టితో చూస్తున్న అనూరాధను అడిగింది.

'ఆ! అవును! మామయ్యా! నీకూ తెలుసునను కుంటా! బహుశా! మీతో వి. యు. పి. చది వుండొచ్చు తృళ్ళిపడి అంది అనూరాధ మా ఇద్దరి వేపు చూస్తూ.

'ఆ! అయితే! ఆస్పత్రిలో ఎందుకుందిట!'

'టైఫాయిడ్ ఐతే ఒక నెలనుండి మన ఆస్పత్రిలో వుందిరా! మరి టైఫాయిడ్ అయితే పోయింది గానీ చాలా బలహీనంగా వుంది. దాని మిదట కాని ఏమిటో పాపం... మొన్న మొన్నటినుంచీ!... ఆమె పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూంది!'

'పిచ్చి' అని మా అక్క అనగానే నా గుండె ఆగినంత పనైంది, ఆ 'మహాలక్ష్మి' కాదుగదా! మా క్లాసుమేటు 'మహాలక్ష్మి' అని ఒక అమ్మాయి వుండేది చాలా మంచిది. తన చదువేమిటో తనేమిటో... ఇతరులతో సరిగ్గా మాట్లాడేది కాదు పాపం! అందుకే నాకామె అంటే చాలా ఇష్టం. ఒక విధంగా ఆమెను నేను ప్రేమించేశా అని చెప్పుకున్నా పరవాలేదనుకుంటా. మా అక్కయ్య ఇంకా ఇలా ఇలా చెప్పుకపోతూంది.' ఎవరో పార్థసారధి అట... ఇంగ్లీషు లెక్చరర్‌ని ప్రేమించిందట. అతగాడేమో మోసం చేశాడుట. ఇప్పుడెక్కడ వున్నాడో తెలియదు. ఈ అమ్మాయినిలా చేసి... ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి వెళ్ళాడుట పెండ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడు. పాపం! ఆ అమ్మాయికి పుస్తకాల పిచ్చి ఎక్కువట! నన్నే దన్నా వారపత్రిక పట్టుక రమ్మంది, మనింట్లో అవెక్కడుంటాయ్ అందుకనే 'రీడర్స్ డైజెస్టు' పట్టుకెడదామనీ... ఇలా వచ్చా. అక్కయ్య చెప్పడం మధ్యలో ఆపి, 'ఏమే' 'అనూ!' అలా నిలబడ్డావేం కొయ్యబొమ్మల్లా? కాలేజీకి వెళ్ళేది ఏమైనా వుందా లేదా? అంది.

'అనూరాధ...ఇదిగో వెళ్తున్నానమ్మా అంటూ నన్ను అదోలా చూస్తూ బుక్స్ తీసుకుని వెళ్ళిపోయింది. అక్కయ్య బుక్ తీసుకుని బయలుదేరుతూంటే 'అక్కయ్యా నేనూ వస్తానువద' అంటూ ఆమె ననుసరించాను. నా సందేహ నివృత్తికోసం మా అక్కయ్య ఆస్పత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తోంది.

ఆ మెగదిలో అడుగుపెట్టాము. అవును సందేహం లేదు ఆమె... ఆ 'మహాలక్ష్మి'అబ్బ! ఎంతగా మారిపోయింది. నేను మెల్లగా వెళ్ళి ప్రక్క ఒక కుర్చీలో కూలబడ్డాను. ఆమె నావేపు చూసింది. ఏమీ అన్లేదు, మరలా మా అక్క వేపు చూసి నవ్వి, మా అక్క చేతులోంచి బుక్ తీసుకుని పేజీలు ఆత్రంగా తిరగవేస్తుంది. సవిక్కరకు రాకపూర్వం ఆమెను నేను ఆ స్థితిలో చూస్తాననుకోలేను. ఆమె అప్పటిపరిస్థితి నా హృదయాన్ని కరిగించివేసింది. నన్ను నిస్తేజుడ్గా చేసింది. నేను క్షోభితచిత్తుడనై, ఒక్కేష్టుడనై, నిర్వికారంగా అలానే శవితదృక్కులతో చూస్తూండిపోయాము. మహాలక్ష్మి మరలా పుస్తకం చూస్తూనే, నావేపు, మా అక్కవేపు చూసింది మా

అక్క అ౦ం చేసుకుంది.
'వీడు' మా 'తమ్ముడులే' అని రిచయం
చేసింది. చెట్టంత వర్సువాటిని వట్ట ని ఒక
అందమైన అమ్మాయిముందు నన్ను డు' అని
అన్నందుకు నాకు తల కొట్టేసినంత ష ంది.
'గుడ్ మార్నింగ్' అంది. విరిజ్జవ ఎండిన
పెదాలమీద. ఒక శుష్కహాసంలేని స్పకతతో
తెచ్చుకుంటూ। అంతే। మరలా ప స్తకంలోకి
తల దించేసుకుంది. పుస్తకం పేరు, న్ని పత్ర
మంగా చదువుతూంది. మరింత నేనా స పిచ్చి
అని ఎలా అనుకునేది? పిచ్చిఅయితే ర్రికేకలు
వేయదూ? పెడబొబ్బలు పెట్టదూ? రి జుట్టు
పీక్కోనదూ?. అయినా నన్ను గుర్తు పట్టలేదను
కుంటా?. లేక? నాకేమీ అర్థంకావడ దు.
'సిస్టర్। ఇందులో లవ్ స్టోరీలు యొయ్యా?'
వల్ల గడ్డు వెనక్కునెట్టి మరీ అంది. మ క్కయ్య
నావేపు తిరిగింది. ఏమీ చెప్పలేక. ఇద్ద ) ఒకరి
మొఖలొకరం చూసుకునేట్లుగా చేసింద ప్ను.
'మాట్లాడరేం? వుంటయ్యాండీ ( జెడీయా?
లేక కామెడీయా? పార్థసారధిగా ఁ హీరో
హీరోయిన్ను మోసం చేస్తాడా? సిస్ట మ్మలే'
ఈ సహా ఇద్దరం ఒక్కసారి తృళ్ళిపడ .
'మాట్లాడం లేదుగా! ట్రాజిడీలే టాయన్న
మాట నాకవి బాగాతెలుసు। అవి హృదయాన్ని
ద్రవింప జేస్తాయి, అత్యంతర్లి అంద బంధు
రంగా మార్చివేస్తాయి. ఆఖరికిఇలాపి వాళ్ళనుగా
మార్చివేస్తాయి. 'హూ'। అంతేగ సిస్టర్'
ఏమిటో మహాలక్ష్మి అర్థం వర్ధంతే మాటలు
మాట్లాడుతోంది.
ఇంతలో ఒక నర్సువచ్చి డాక్టరుగా రమ్మంటు
న్నారని అక్కయ్యకు చెప్పింది. హాలక్ష్మి,
ఇవుడేవస్తా। నీడు నీతో మాట్లాడుద ని వస్తే
పరాకరింతవే? మీరిద్దరూ మాట్లా. హుండండి
వేనిపుడే వస్తానని ఆమె వెళ్ళిపోయిం . నన్ను
మహాలక్ష్మిని వద్దేశించి, ఇంకాగదిలో రూ లేదు
వుంది మేమిద్దరమే. అని స్పెషల్వా కాకుంటే
మాతోపాటు గోడపెద ఓవునుగు, ్న వస్త
కొవడాన్ని పొందివున్న ఒక వున్నాయి
నిశ్శబ్దం। నిండుగా అంతటా నిం పోయింది
ఆమె పుస్తకం చూస్తూ మధ ' నన్ను
అదోలా చూచింది. ఎప్పటిమండో నేనామెనె
చూస్తున్నావని గ్రహించిందేమో 'ఎమ ి...మీరు
ప్ర...సాద్ కదూ। మీరు ఏ. ఁ ని మాతో
చదివారు గదూ। ఇంకా మీరు కాలేజీ మాగజైన్కి
కథలు వ్రాసేవారు కదూ। మీ క ు చాలా
బాగుంటాయండి.' ఖణేలుమని దగ్గుతు అంది.
అమెనన్ను గుర్తించినందుకు ఁ ~ సంతో
షించాను.
'చాలా థ్యాంక్స్' అన్నాను.
మీరు రాసిన 'అభాగ్యుడు' 'విర్ధోః 'ఋణం
తీరింది' 'ఫలించని త్యాగం' ఇఁ '... అని
మధ్యలో ఆపేసింది బహుశా నేను వ్రా సని ఇంకా
ఆమెకు గుర్తురాలేక పేమో।...
'ఏమండీ అసలు మీకు ట్రాజెడీల పేఇష్టమా'
అంది. నేను ఏమీ ఆమెకు బదులు చె లేదు.

'చూస్తుంటె మీ రింతవరకూ ఎవర్నీ ప్రేమించ నట్లేవుందే? అవునా?' ఆమెనా కళ్ళలోకి చూస్తూ అంది.

...నే నొక్కసారి గతుక్కు మన్నాను. ఏమి టలా అడుగుతుంది' నిజంగా ఈమెకు పిచ్చికాదు గదా? కొంపదీసి.

'మిస్టర్' మాట్లాడరేం?...అలా పిచ్చివాళ్ళలా చూస్తారు' మీ కేమన్నా పిచ్చా? అంది ఖంగున దగ్గుతూ... ఆమెహీన స్వరాన్ని రెట్టిస్తూ'... నిరుత్తరుడనై, నిశ్చేష్టుడనై నిశ్చల గా వున్న నేను ఒక్కసారి బెదరిన గుఱ్ఱంలా బేజారై పోయాను.

మిస్టర్: ప్రసాద్ మీరింతకు ముందు ఎవర్ని ప్రేమించకుంటే మాత్రం మంచిదిగాని ఇకముందె వర్నీ ప్రేమించకండి. చివరికి దానివల్ల మిగిలేది, జీవితాంతం దుఃఖం। అంతే'. 'అంది వాళ్ళబ్బి బాబును బుజ్జగించి చెపూన్నట్లుగా.

'ప్రసాద్, మీరు ట్రాజిడీ స్టోరీలు బాగా వ్రాస్తారుగదూ।' ఈ మధ్య మాగజైనులో అగు పించడంలేదు?'

'నేను పి.యు.సి. తో చదువు మానుకున్నాను.'

'పోనీ. వారపత్రికలకైనా పంపించగూడదూ।'

'ఎందుకు పంపించగూడదూ. బేషుగ్గా।'...కాని కథావస్తువేదీ దొరకడం లేదు... అన్నా.

'రైట్'. నాకు రచయిత కావాలి. మీకు కథా వస్తువు కావాలి.

...ప్రసాద్. మీ కథావస్తువుగా నన్నెందుకు ఎన్నుకో గూడదూ?

'ప్రసాద్.'నన్నందరూ పిచ్చిది, పిచ్చిది। అంటు న్నారు. గాని నాకు నిజంగా పిచ్చిలేదు ప్రసాద్.'

నా జీవితంలో జరిగిన ఓ సంఘటనవల్ల నా మీద నాకసహ్యం: నాలో ఆవేశం। ఆవేదన ఉక్రోషం। రోషం। అంతే। ... అవే। అందరి మీదా చూపిస్తుంటాను. నేను బలహీనురాలను ... అంతగాని ... నాకు నిజంగా పిచ్చికదండీ। మీరు చెప్పండి...నేను పిచ్చిదాన్నా?'

'ఉ'। ... 'ఉహూ ...' తల అడ్డంగా తిప్పి మరీ అన్నా.

'థాంక్స్। అలా గ్రహించింది మీ రొక్కరే'... ఏమండీ। ప్రసాద్‌గారూ నా కోర్కె ఒకటి తీర్చ గలరా? ... కుడి చేయి పిడికిలిగా బిగించి నోటి దగ్గర పెట్టుకుని ఖణేల్మని దగ్గింది. నా గుండె తారుమంది: ... ఎక్కడో బైట పిడుగుపడినట్లుగా వుంది. ఆ ప్రశ్న. ఏమిటి ఆమెకోర్కె ... కొంప తీసి?'...ఇలా నన్ను నేను ప్రశ్నించుకొంటూండ గానే బైట సైరన్ మోగింది. పన్నెండు అయ్యిం దనట్లు...ఇంతలో ఒక ముసలావిడ చేతిలో కారి యర్‌తో వచ్చింది. ప్రక్కన మా అక్క. ఆమె మహాలక్ష్మి తల్లి అని అర్థం చేసుకోడానికి నా కట్టే కాలం పటలేదు.

'ఇంక వెళ్ళి వస్తానండి...' అని లేచా.

'మరలా రేపు తప్పక రండి'... అంది నన్ను మా అక్కను చూస్తూ.

'సరే నని' ఆమెవద్ద సెలవుతీసుకుని అక్కతో బయటకు వచ్చేశాను. నిజంగా। విద్యామసత్రినుండి బయట పడ్డట్టుగానే వుంది నాకు।

* * *

మర్నాడు అదే టయానికి వెళ్ళా। ఎవరూలేర। ఆమె ఒక్కర్తే చెక్కిళ్ళకు చెయ్యిపారించి. ఏమిటో దీర్ఘంగాఆలోచిస్తూంది. ఆమె కళ్ళు నిండారు వున్నాయ్। ఆమె నన్ను గమనించింది.

'గుడ్ మార్నింగ్' నీరసంగా అంది. కళ్ళు తుడుచుకుంటూ।

'వెరీ గుడ్‌మార్నింగ్' అంటూ సీటులో కూ బడా. నిన్నటి కంటె ఎక్కువ మార్పే ఆమెలో చూశాను కళ్ళు చెంప్ర రెప్పలను చెరుగుతున్నాం. నిద్రలేక కాబోల్ను, ముఖంలో ఒక విధమైన ని త్సాహం తొణికిసలాడ్తోంది. పేలంగా వున్న పెదాల్లో సన్నని చీలికలు చూచాను. జుట్టు బా రేగివుంది ... సంభాషణ ఎలా మొదలు పెట్టా నా కర్థం కాలా.

'మీరు వచ్చారే। రారనుకున్నా?' అంది నన్ను చూస్తూ.

'నిన్న ఏదో మీరు।' అన్నా ఆమె కోర్కె ఏమిటో తెలుసుకుందామనే ఉత్సుకతతో।

ఓ। అదా। అది నా విషాద గాథ.। ఏమండీ మీరు మీమేదా శక్తి నుపయోగించి, నా విషాద గాథను రాయ గలరూ: పత్రికల్లో ప్రకటిం గలరూ।' ఆమె కంఠం ఆర్ద్రమైంది... ని జీరవిస్పష్టంగానె గమనించా. నా బుర్ర తిరిగి తి మరలా స్వాధీనంలోకి వచ్చింది. ఆమె ఈ చిన్న కోర్కె విన్నపిదప।' ఆమె అలా అడుగుతూంటె కో లేదు. కాదనలేక పోయా।

'ఊ'...

'ఏమండీ మీరేదో ఆలోచిస్తూ యాంత్రికంగా ఊ' అన్నారు. అంతేగాని మీకు వ్రాయాలని లే. మీ కిష్టముంటేనే వ్రాయండి లేకుంటె నేను శరత్‌గారిచేతే, షేక్స్ పియర్ గారి చేత వ్రాయించుకుంటా।'

'అక్కర్లేదు నేను వ్రాయగలను.'

'సరే। ఇప్పుడు మీకు నా విషాదగాథ వినిపిం బోతున్నా. ఇది విని మీరు ఆ దేవదాసు, లైలా మజ్నూలకన్నా మిన్నగా అందరి హృదయాలను ద్రవింప చేసేదిగా హత్తుకపోయేట్లుగా వ్రాయాలి. వ్రాయగలరా? లేకుంటె చెప్పండి. నేను కాని చేతి దగ్గరావడం మూలంగా అర్థాక్తిలోనె ఆ పింది.

'నేను వ్రాస్తానన్నాను గదా। నన్ను నమ్మరా?'

'అయితే? చెప్తావినండి' అంటూ చెయ్యి నోటి దగ్గర పెట్టుకుని ఖణేల్మని ఒక పొడి దగ్గు దగ్గి ఆమె ఇలా అంది.

'ఏమండీ? మీకు పార్థ సారథిగారు తెల్సా?'

'ఊ ఉహూ.'...?...?...?'

'అవును। నాలు సంవత్సరమే ఇంగ్లీషు లెక్చ రర్‌గా వచ్చారు. వారిని మీరు చూళ్ళేదు. చాలా అందమైనవారు. వారిని నేను ప్రే...మిం...చా... చెప్పలేక చెప్పింది.

కంఠం జీరసాగుతోంది. కళ్ళవెంబడి అశ్రు త్నంగానె నిబ్బువచ్చి నిలిచాయిలాగుంది. గో

కొరుక్కుంటూ తల వంచేసుకుంది. నా హృదయం ద్రవించింది.

'ఏమండీ: ఇంతవరకూ నా ఈ గాధ ఎవరికీ చెప్పలేదు. ఎవరికి చెప్పుకుంటే ఏమిలా అయినా నేనేం చెప్పగల్ను? వారిని నేను గాఢంగా ప్రేమించాను గానిప్పుడే ఇంతవరకూ నేను బావకు పైతం అర్పించని ఈనా శరీరాన్ని.. నా మానాన్ని. నా హృదయాన్ని మనస్ఫూర్తిగా పాదాలముందు పడవేశాను. వారు ఒక పక్క ప్రవర్తించారు. ఎందుగడివి త్రొక్కిపారేసిన వారు నన్ను పూర్తిగా వాడుకున్నపిదప ఇలా కారు. ఆమె చెప్పడం ఆపింది. పేలవంగా ఆమె పెదాలనోమారు జిహ్వతో తడుపు పెదవిని పై పంటితో గట్టిగా నొక్కి చెప్పడం ప్రారంభించింది.

'నేను చేస్తున్నది తప్పు అని నాకు రోజులకుగాని తెలియలా. ఐనా ధైర్యంగా గేశా 'మీరు నన్ను పెండ్లిచేసుకోరా?' అని. నీవు నన్ను నమ్మవూ? నీకెందుకాభయం? బాధాన్నిగా చేసుకుంటానన్నానుగా' అన్నారు

నేను వారిని ఎంధుకునమ్మను? నమ్మా పూర్తిగా నమ్మాను. పిచ్చిగా నమ్మాను. మోసపోయాను. అసలు వారి మాటలను నమ్మ నాదే బుద్ధితక్కువ వారు బ్రాహ్మణులు. నేను... కులానికీ గూడా తక్కువదాన్ని పేదదాన్ని.' ఆమె కసిగా పెదాలను కొరుక్కుంటోంది. ఈ విషయం మా తల్లికి తెలిసింది. తండ్రి నా చిన్నతనంలోనే చనిపోయారు. నేను ఒక్కదాన్ని గాబట్టి మా అమ్మ నన్ను తన వడిలో పెట్టుకు పెంచుతోంది. నన్నెపుడూ పల్లెత్తు మాటనలేదు. గానీ. ఆమెకీ విషయం తెలిసిన్నాడు నన్ను తిట్టింది. కొట్టింది. నన్ను వురిపోసుకు చావమంది. తన కడుపున చెడ పుట్టానంది. ఏమేమో అంది. ఆనాడే నేను చనిపోయుంటే ఎంత బాగుండేది. నేనీ విషయం పార్థసారధిగారికి చెప్పాను. వారే స్వయంగా మా యింటికి వచ్చి, మా తల్లికి మాట ఇచ్చారు.

నాలాగే మా అమ్మకూడా వారిని పూర్తిగా నమ్మింది. అప్పటినుంచీ వారు ప్రతిరోజూ రాత్రులు రావడం తెల తెలవారుతూండగా వారి రూముకి వెళ్ళడం జరిగి పోతూంది. మేము క్లాసులో, బైటా గురువు. శిష్యురాలిలా వుండేవాళ్ళం గాని ఇంట్లో మాత్రం భార్య భర్తలకన్నా సన్నిహితంగా అన్యోన్యంగా మెలగు తున్నాం, నేను పెండ్లి విషయం ఎపుడు ఎత్తినా 'ఇదిగో, అదిగో' నని రోజులు గడిపేస్తున్నారు.

నాకు భయంగా వుంది. నా గర్భంలో...ఏదో అలజడి ఏదో టుపాను. ఏదో చెంరేగుతూన్నట్లుగా ఫీలయ్యాను. నీరసం. కళ్ళు తిరగడం ప్రారంభించాయి.

ఒక రోజు రాత్రి మామూలుగా వారు నాదగ్గరికి రాగా. 'ఏమండి! ఇంకెప్పుడు మన పెండ్లి'. మన పేర్లు గోడల మీదకు ఎక్కకు ముందే' అన్నా.

'లక్ష్మి! అలా అడుగుతున్నావేం? అయితే నీవు నన్ను నమ్మడం లేదన్నమాట. ఈ కలవుల్లో తప్పక. ఏదీ ఒక ముద్దు' అన్నారు. వారు చాలా మంచివారు. అందుకే నమ్మేశాను. నిష్పంకోచంగా నిర్భయంగా! నిష్పందేహంగా.

ఎన్ని ముద్దులు ఇవ్వను వారికింకా? వారి ముద్దులతో నా పెదాలు నానిపోయాయి. వారి గాఢ కౌగిలింతలతో నా దేహం సందివ్వనంలా నలిగి పోయింది, నాకు విసుగు పుట్టింది.

వారి దగ్గరకు వచ్చి. 'మీరు...కాదు...మీకు ఒక శుభవార్త'అన్నా.

'ఏమిటది? అన్నారు వారు దగ్గరగా వస్తూ.

'నేను!...నేను. ... తల్లిని కాబోతున్నాను. ఏమండీ. మీరు మీ గౌరవాన్ని నా గౌరవాన్ని నిలబెట్టండి, నేనిక కాలేజీకి ఎలా వెళ్ళడం 'అన్నా వారు నాదగ్గరకు వచ్చారు, నిజంగానా! 'లక్ష్మి'... అన్నారు. నన్ను ముద్దు పెట్టుకున్నారు. 'లక్ష్మి రేపటి నుండి నీవు కాలేజికి రావొద్దు'. అని శాసించారు. 'ఇంకా వారంరోజుల్లో సెలవలు ఇస్తారుగా. ఈ సెలవుల్లోనే మన వివాహం' అన్నారు. నన్ను గట్టిగా వారి హృదయానికి హత్తుకుంటూ!' అని ఆమె ఇక చెప్పడం ఆపివేసి, ఇలా అంది నాతో.

'ఏమండీ! మీరు నన్ను అసహ్యించుకోరు కదూ! 'మాకు సెలవులిచ్చారు' మరలా చెప్పడం ప్రారంభించింది'.


'నేను కాలేజీ మానివేశాను, వారి విషయం నాకు తెలియలేదు.

వారు నాకు అగుపించడం లేదు. ఇంటికివెళ్ళారేమో అనుకుని సర్దుకున్నా.' మరలా కాలేజీలు తెరిచారు. గాని వారు రాలేదు.

ఏదో మినిష్టరు రికమెండేషన్‌తో బదిలీ చేయించుకున్నారట.

కొందరు మచిలీపట్నం అంటారు, మరికొందరు అనంతపురం అంటారు. ఎక్కడికి వెళ్ళారో తెలియదు. నాకు నెలలు నిండాయి. ఈ ఆస్పత్రిలోనే రహస్యంగా గర్భిణి తీయించుకున్నా. బాబు చనిపోయాడు...నా బాబు. అప్పటినుండి నా ఆరోగ్యం పూర్తిగా కోల్పోయాను, టైఫాయిడ్ అన్నారు. అదన్నారు. ఇదన్నారు, ఇంత చదువు చదివి నేను నా తల్లికి సంపాదించిపెట్టింది. శోకం! అవమానం! బాధ! అప్రతిష్ఠ! ఇంతేగదూ: 'ఆమె చెప్తూ కన్నీళ్ళు తుడుచుకుంది. నా బావ ఈమధ్య మరలా వచ్చాడు. బావకు ఈ విషయం తెలుసో తెలిదోనాకుమాత్రం తెలియదు. 'లక్ష్మీ' నిన్ను పెండ్లిచేసుకుంటాను లక్ష్మీ "అన్నాడు గాని అంత మంచిహృదయానికి ఈ కళంకమైన హృదయాన్ని ఒకరికి అంకితమై బలైపోయిన పవిత్ర రాన్ని, ఈ శరీరంలో ఇంకేముందిగనుక నేను నా

(పూ. ంతో) డిజైన్



— ఎదనూరి యుగేందర్ రావ్, కరీంనగర్.

బావకు ఇవ్వను? నా మనస్సందు కం రించలేదు.
బావను నేను మోసం చెయ్యదల్చలే . బావను
పెండ్లి చేసుకొని బావను ఒక అడ్డు గా ఉపయో
గించుకొని హృదయంతో కపటనాట పాగించ
లేను. ఆత్మపరిశీలన చేసుకున్నాను. నా పరువు
ప్రతిష్ఠలను నిలబెట్టుకోడానికి. నా పవిత్రమైన
ఈ శరీరాన్ని కాపాడుకోడానికి ఆ గాయకుడైన
పవిత్రహృదయుణ్ని. బావను పెం చేసుకొని
తన జీవితాన్ని నాశనం చేయ దలం దు.

'వద్దు బావా! నేను నీకు తగి న్ని కాదు
నన్ను మన్నించు!, అన్నా.

'లక్ష్మీ! ఎప్పటికైనా నీవు న మనసారా
కలుసుకున్నావే! ఇందులో బల తం యేమీ
లేదు. అప్పటివరకూ నేను బ్రహ్మ గానె ఉండి
పోతా ఇక వెళుతున్నా' అని ఫతో వెళ్ళి
పోయాడు. వెళుతున్న బావకు రెం చేతులెత్తి
మనస్ఫూర్తిగా దండం పెట్టాను. ంలా ఇక
బావ ఎప్పుడూ రాలేదు.

ఎక్కువ రోజులు బ్రతుకుతానన ఆశ నాకిక
లేదు. ఏమండీ! మీ కథలో నన్ను కా చితంగా
ఇంకా అంత కంటే అసహ్యంగా వ్రాసినా నా
కిష్టమే'. ఏమండీ! ఇపుడు చెప్ప నని పిచ్చి
దాన్నా! నన్నందరూ పిచ్చిది! పిచ్చి! అంటూ
విజంగా నీరంతా కలిసినన్ను పిచ్చి న్నగా చేసే
ట్లున్నారు. నాకు నిజంగా పిచ్చిప నా!' ఆమె
కథ చెప్పడం ఆపి నన్నిలా మర్మల ప్రశ్నించింది
నేనేం బదులు చెప్పలేదు.

'లేదు! నాకు పిచ్చిలేదు. వుం మీకు నా
కథంతా! ఇంత సావధానంగా ఎలా చెప్పగలను.
చెప్పండి! నా అత్మాంతర్గి వున వుక్రోషం
రోషం! అసహ్యం ఆవేదన. అం ం అంతే!
ఈ రూపంలో మీకు అగుపిస్తుండొ చ్చ'. అంతే.

'ఏమండీ! మీరు పార్థసారధి ర్ని హత్య
చెయ్యగలరా!' అంది. నేను భయ పాను. అటు
ఇటు చూశాను. ఈ ప్రశ్న వేసి దుకు. హా!
మీరు భయపడుతున్నారు. నిజంగా కా ండి. మీరు
రాయబోయే కథలో పంతి! హం! అది
మీకు బాధ కాదు. మీరు కి వారు.
మీ ప్రతికథల్లో ఒక స్త్రీని హత్య చే దం మీకు
వచ్చు. ఎందుకు! అమె బతే హీనురాలు
మిమ్మల్ని ఏమీ చేయలేదు గ క కదూ!
ఏమండీ! ఈ పాపికీ జన్మలో నిష్క తి లేదా!.
ఆమె అశ్రుషలు రాలి వక్షోజాల మీ గా జారాయి.
ఈ ప్రశ్నకు.

మరలా అంది. మీరు పార్థప థిగార్ని మీ
కథలోనైనా కసీవం హత్య చేయం !. చని
పోతున్న నన్ను మి కథలో బ్రి ంచుకోండి.
ఏమంటారు! లేక నన్ను చంపేయ డి!' ఆమె
తన జుట్టు పీక్కుంటోంది. వెకిలిగా నవ్వుతోంది.
పిడికిలి బిగించింది. పళ్ళు పట పట కొరుకుతూ
'ఎవరు మీరు! ఇక్కడికెందు న్నారు'. నా
బాబునేం చేశారు! చెప్పండి!' ఆ వెర్రి కేక
వేసింది అంతే! నేను హడలిపోయి ను అక్కడి
నుండి లేచాను భయంతో. అమె న స్థితిలో

# వేకువ కోసం...

## —దేవరాజు మహారాజు

మనిషి మనుషుల్లో వుంటేనేం,
మనసు ఒంటరిది –
మనసు మంచిదైతేనేం
ఆలోచనలు తుంటరివి.

మనసు వైశాల్యం విశాలం
అవకాశాల్లేని ఆకాశం
చురుకు చురుకున పొడిచే వెతల
సూదుల చుక్కలు.

అక్కడక్కడ విశాలంగా వుండుమీది
అట్లా శరీరాలు పరుచుకుని
విడిపోని సమస్యల మబ్బులు –
ధైర్యమంతా ఆ చంద్ర రంధ్రం నుండి
జారి పోతున్నట్లు– వెన్నెల
జవం జారిపోగా మిగిలిన,
ఆకాశపు ముసలి నీలిరంగు
మనసులో ఉధృతపు నిరాశల పొంగు.
భయాల ఉరుములు,
ఎలక్ట్రిక్ షాక్–లా మెఱుపులు
ఆకాశంలా తెరుచుకున్న కళ్ళు!
ఒకటే వర్షం.... !!
మనసులకు, మెదళ్ళకు తాళాలేసిన
జనుల–నిద్ర;
కళ్ళు మూసుకున్న స్ట్రీట్ లైట్,
గదిముందు గల్లీలో వేస్తున్న చీకటిముద్ర.
ఎటో ఎగిరిపోవ్వాలి– లేని రెక్కల
చక్కని ఆలోచన!

ఈ గది దాటితే విశాల ప్రపంచం
ఈ హృది మీటితే విషాద విపంచి
గది దాటకుండా యిరుకైన అవకాశపుసందు
హృది మీటకుంటే కమ్ముకునే
కరుకైన చిలుము

ఈ వర్షం ఇంకా ఎంతసేపూ?
చూరు కళ్ళలోంచి, కళ్ళ చూర్లలోంచి,
ఇంకా ఎంతసేపు నీటి ధారలు....?
గదిముందు, హృదిముందు;

ఆకాసపు ముసలిరంగు తుడిపేస్తూ–
ఈ వర్షాన్నాపేస్తూ–
వేడిమిని, వేకువను అందిస్తూ–
గుండె వ్రేళ్ళతో దరికి తీసుకుంటూ
రాబోయే సూర్యుడి కోసం
మరో వైపు ఆశతో–
సుప్రభాత విశ్వద్ధి గీతాలు
పాడుతూనే వుంది;
కటిక చీకటిలో కాంతిలోకాలు
చూస్తూనే వున్నాయి;
ఈ మనసు –
ఈ కళ్ళు –

ఇపుడు లేదని వూహించుకున్నా!.

ఇంతలో అక్కడికి అక్కయ్య, డాక్టరుగారు వచ్చారు. అక్కతో చెప్పి నేను ఇంటికి వెళ్ళి ఆలోచించ సాగను.

'ఎవరీ పార్థసారథి!. ఎక్కడో విన్నపేరు. ఆ!. కొంపదీసి... అతనే ఇతను కాదుగదా!. ఇటీవలనే ఒక పార్థసారథి లెక్చరర్‌గా మా అంటే నేను చదివి వెలిగబెట్టిన బందరు కాలేజీకి వచ్చారు. మా యింటిలోనె ప్రస్తుతం అద్దెకుంటున్నాడు. అంద గాడు. స్కూటరు వుంది!. ఎవరితో సరిగ్గా మాట్లాడడు!. అందుకే మా యింట్లో అద్దెకున్నా నేనూ సరిగ్గా ఆయనతో మాట్లాడెరుగను. అతనూ ఈ బెజవాడ నుండే వచ్చాడు.

అనుమానంలేదు. అతనే ఇతను బ్రూట్! ఎంత నంగనాచిలా వుంటాడు. ఏమి ఎరుగనట్లు! మరలా ఎవరికి గాలం వేయాలని అక్కడకు చేరాడో!. ఇపుడే వెళ్ళాలి, వెళ్ళి అనుమానం తీర్చుకోవాలి అతనే ఇతనైతే. పాఠం నేర్పాలి. మహాలక్ష్మికి న్యాయం చేకూర్చాలి'

'ఏరా'. తమ్ముడూ ఏమిటి తెగఆలోచిస్తున్నావ్.

'అలా వున్నావేం!' అమ్మమీద బెంగా! అక్కయ్య అంటూ ప్రవేశించింది.

'అక్కయ్యా! నేనర్జంటుగా ఇంటికి వెళ్ళాలి.'

'అంత అర్జంటేమిటిరా. రెండు రోజుల్లో బావయ్యొస్తాడు చూసి వెళ్దువుగాని' అక్క.

'అదికాదక్కా. మన ఇంట్లో ఒకగదిలో పార్థ సారధి అని ఒక కాలేజీ లెక్చరర్ వున్నాడు అక్కా. నాకు మన 'మహాలక్ష్మి' ని మోసం చేసిన 'పార్థ సారధి' అతడేనని గట్టి నమ్మకం. అతనూ బెజ వాడ కాలేజీ నుండి వచ్చిన వాడే. ఈ పార్థ సారధి ఆపార్థసారధి' ఒకరే ఎందుకు కాకూడదు!. అందుకే అనుమానం తీర్చుకోడానికే ఇపుడు వెళ్తున్నా. అక్కా! 'మహాలక్ష్మికి చెప్పు నేను మళ్లా వస్తానని.' అంటూ అక్కయ్యచేత ఆమె చేత సరేనని పించు కొని బందరు బయలు దేరాను.

•

రైలుబండి సురక్షితంగా నన్ను మా ఊరు

(మిగతా 52 వ పేజీలో)

అడుకొంటుంది, అవదల్లో అడ్డుపడుతుం!

నాన్నగారి ఔదార్యం ఇలాంటి చాల ందిని అదుకోగలిగింది, కాని. నాకు మాత్రం కిరాని వైద్యమైపోయింది. నా చదువు బి. కామ్ ధర్డ్ క్లాసుతో ఆగిపోయింది. ఏవేవో తెచ్చే విలా పాలకీ, వినోదాలకీ అర్పణమైపోయింది। ఉన్న ఉద్యోగాన్ని మాట వట్టింపు వచ్చి కాం దన్ను కున్నాను.

దరిద్రుడి బొచ్చెలో బొమ్మరాయి!

చివరకి ఎలాగైతేనేం 'కృషితో నాస్తి దుర్భిక్షం' నిజమైంది. అయనకి ధన్య దాలు చెప్పుకుని బయట పడ్డాను.

* *

ఇంత జరిగే వరకి నాకూ 'సుజాత' కీ మధ్య 'సైలెంట్ వార్' నడుస్తోంది. ఇంకా రాజీ కు లేదు.

నేను ఉద్యోగం దొరికిందన్న వార్త చె లేదు. చెప్పాలనిపింత లేదు.

నా లేడ్ మహకార్యం సాధించినట్లు, ఎవరెస్టు శిఖరం మీద నిల్చున్నట్లు అనిపించింది. నే వ్వుడు వేనే. పెళ్ళాం చేతుల్లో బానిసను కాను.

ఈ ఊహ పిల్లవాయువులా మనసు కి ఆనందం కొంగించింది. మర్నాడు.

మామూలుగా సింగారించుకుని ఉద్ గానికి తయారైంది సుజాత.

'ఎక్కడికి?' చేతిలో రేజర్ని అలాగే ుకుని కరుగ్గా ప్రశ్నించాను.

విదానించి నాకేసి చూస్తు 'ఆఫీసుకి' అ .

'అక్కర్లేదు' కళ్ళు ఎర్రబారుస్తు, తీ ంగా అన్నాను.

మరో రెండు నిముషాలు అలాగే కేసి విస్మేషంగా చూసింది. నేను మౌనంగా గడ్డం గీసుకోసాగేను. చెంప కొద్దిగా తెగింది, అ ంటికి యీ మంటకి తోడై మాట్లాడితే మింగేటట్లు ను.

సుజాత మౌనంగా వంటింట్లోకి వెళ్ళిపో ంది,

నా మొహాన పేడనీళ్ళు జల్లినట్లు. నా హ మంతా దెబ్బతిన్నట్లు ఫీలయ్యాను. సుజాత ఆ రోజు వాగ్యుద్ధానికి సిద్ధమై, ప్రశ్నోత్తరాలత గారు చేసుకుని వున్నాను,

చివరకు అమె మౌనంతో ఓడించింది న్న! మౌనంగానే మిగతా పనులు పూర్తయ్యాయి ఆఫీ సుకి వెళ్ళిపోయాను.

ఆరాత్రి—

వెన్నెల నిండుగా అందంగా పరుచుకుం

ఇంటికొచ్చే వేళకి బాబు నిద్ర పోతున ు. తెల్లచీర మల్లెపూలతో వెన్నెలలో మరో వెన్నె లా నిల్చుంది సుజాత.

(నేంత లేదన్నా మగ వెధవని!)

దగ్గరగా వెళ్ళాను. సుజాత అలాగే దిరి గుంజపట్టుకొని చందమామని చూస్తోంది. లో తురిమిన మల్లెల్ని అఘ్రాణిస్తు 'సుజాతా!' అ ను

# ఆమె కథ ముగిసింది

[49 వ పేజీ తరువాయి]

తీసుక వెళ్ళింది.

రిక్షా తీసుకుని ఇంటికి చేరాను ... ప్రక్కగది వైపు దృష్టి సారించాను...ఆశ్చర్యం...గదికి మా తాళం వేసుంది.

'పార్థసారథి' ఖాళీ చేశాడన్నమాట ...! మా యింటి ప్రక్కవాళ్ళు నన్నదే పనిగా చూస్తున్నా రెందుకో...నాకర్థం కాలెదు. కొంపదీసి ... ఈ కాలేజీలో గూడా ఎవర్నో అలాగే మోసం చేసి... పుడాయించలేదుగదా...' అనుమానం తీర్చుకోడా నికి అమ్మవుందిగా ... 'అమ్మా!' ... అంటూ! ఒక గావుకేకపెట్టి ఇంట్లోకి ప్రవేశించాను ... అమ్మ ఎదురైంది ... కుశల ప్రశ్నండిగింది ... అందర్నీ పేరు పేరునా అడిగింది...గాని ఎందుకో అమ్మ సంతోషంగా లేదు ... నాకో ఏదో అను మానం పీకుతోంది ...

'అమ్మా ...మన ప్రక్కగదిలో వున్న లెక్చ రర్‌గారేరి? ఎక్కడికి వెళ్ళారు?...కాలేజీకా?... వూరుకా?...' అన్నాను. పెట్టె బల్లమీద పెట్టూ!

అమ్మ ఒక్కసారిగా కళ్ళల్లో నీరు నింపుకుంది. 'ప్రసాద్...' పార్థసారథి'గారు విన్నసె సెంట ర్‌లో స్కూటర్‌ని ఓ లారీ ఢీకొనడంవల్ల అక్కడి కక్కడే ప్రాణం వదిలారురా! వాళ్ళ బంధువులకు టెలిగ్రాంలు ఇవ్వగావచ్చి అయన మృతదేహాన్ని గుడివాడ తీసుకువెళ్ళేరు.

పాపం 'అప్పుడే ఆ మనకు నూరేళ్ళునిండాయి.' అని అమ్మ ఏమేమో చెప్తూంది. నేను ప్రాన్పడి పోయానంతే! తల గిర్రున తిరిగిపోతూంది. సోఫాలో కూలబడ్డాను. అప్రయత్నంగా రెండు కన్నీటికణాలు నా కను కొలుకుల్లోంచి జారిపడ్డాయి, మెల్లగా సోఫాలోంచి లేచి, ఆ గది తాళంచెవి అమ్మదగ్గర తీసుకుని ఆ గది తాళం తీశాను.

గదిలో సామాన్లేమీ లేవు. ఖాళీగా వుంది. పార్థ సారథి లేడు! అది చాలా అశుభ్రంగా వుంది. ఏవో చెత్తకాగితాలు సిగరెట్టుపీకలు ఒకమూల పడివున్నాయి. నా దృష్టి ఆ చెత్తకాగితాలమీద పడింది. దగ్గరకి వెళ్ళాను. కాలితో ఆ కాగితాలను తొలగించి చూశాను. ఏదో నలిగి పోయిన కవరు, అగుపించింది. మెల్లగా తీశాను. లోన ఏదోకాగితం చేతికి తగిలింది, అది కాగితం కాదు, ఏవో చింపి వేసిన ఫొటో ముక్కల తాలూకు' నాకు ఆసక్తి పెరిగింది. క్రింద వాటిని అన్నింటినీ జాగ్రత్తగా పర్చి చూశాను, ఒక ఆకారం తయారైంది. ఆశ్చ ర్యం' అమే...అమే...అదే 'ఆ మహాలక్ష్మిఫొటో ఇది. నా అనుమానం తీరింది, అతనే ఇతను. ఇపుడు, నేనేం చేయాలి? అబ్బ! ఎందుకిల్లా జరి గింది. 'మహాలక్ష్మి' కీవిషయం ఎలా మోసుకొని వెళ్ళి చెప్పను? అమె ఈ ఘోర వార్తను భరించ గలదా? అసలే జబ్బుమనిషి 'చెప్పగూడదు'

ఎంత పని జరిగింది? ఎంత అన్యాయం! పాపం 'పార్థసారథి'వ్వి. 'ఛీ!' ఎందుకు నేను అతనికి జాలి దలుస్తున్నాను. అతనికితగిన శాస్తి జరిగింది. భగవంతుడు అతనికి తగిన శిక్షవిధించాడు. అను కున్నాను, నాకు ఒక ప్రక్క అతని మీద జాలి! ఒక ప్రక్క తగిన శిక్ష అనుభవించాడనే భావన స్ఫురిస్తోంది.

కాలభ్రమణ వేగంలో రోజులేమో గడిచాయి. నేనీ విషయం గురించి అక్కయ్యకు రాయలేదు. ఆమె కథ ప్రారంభించా! అమె చెప్పినట్లుగా కథ రాస్తున్నాను. పేరు... 'ఆమె కథ ముగిసింది.' నా కథ రాయడం కూడా ముగుస్తుంది, కథలో 'పార్థసారథిని' హత్య చేశాను. 'మహాలక్ష్మి' బ్రతికినట్లుగా మరలా ఏవరినో పెండ్లిచేసుకుని హాయిగా కాలం వెళ్ళబుచ్చినట్లుగా కథముగించాను.

నేను చేసిన దాంట్లో తప్పేమీ నా కగుపింత లేదు. పార్థసారథి నిజంగానే చనిపోయాడు. ఇప్పటికి నా నాకు కథా వస్తువు దొరికినందుకు మహాలక్ష్మిని మనసారా అభినందించాను. 'అబ్బా! ఇలా వూళ్ళో ప్రతి పిచ్చివాడి దగ్గరకు వెళ్ళి వాళ్ళను కదిలిస్తే? తలకొక విషాద గాథ చెప్పిపారేయరూ! ప్రతి ఒక్కరికీ ఒక్కొక్క విషాదగాథ వుండదా! అనిపించింది నాకు కథ పదిసార్లు చదువు కున్నాను. నాకు నచ్చింది, మరిమహాలక్ష్మి చదివి ఏమను కుంటుందో? ఏ మనుకుంటేనాకేం, నాకు కావాల్సింది? 'టెంపో' అంతే!. 'కింగ్ అఫ్ ద ట్రాజడీ స్టోరీస్' అని ఈ నిశాలాంధ్రలో పరువు ప్రఖ్యాతులు రావడమే.

కథ ఫెయిరుగా రాసుకొని, అమ్మకీ విషయం చెప్పి, మళ్లా విజయవాడ చేరుకున్నాను.

ఇంటికి తాళం వేస్తుంది. అక్క ఆస్పత్రి వెళ్ళుంటుంది. మరి అనురాధైనా లేదే కాలేజీకి వెళ్ళిందేమో! అరే! ఆదివారంగదా! మరి బావయ్య ఏమో! అబ్బ! చేతిసంచిలో కథల తాలూకు కాగి తాలను తీసుకుని బ్యాగ్‌ని వరండాలో పెట్టి ఆస్పత్రికి బయలు దేరాను. 'మహాలక్ష్మి' వున్న వార్డులోకి అడుగుపెట్టా! అంతే స్తంభించిపోయా! వార్డులో అక్క, బావ అనూరాధ, డాక్టరు, నర్సులు ఇంకా ఎవరెవరో నిశ్శబ్దంగా నిలబడివున్నారు. విషాదం అంతటా అలుముకొనివుంది, ఆ వాతావరణం నాకుభయాన్ని కల్గించింది. వాళ్ళను నెట్టుకుని ముందుకి వెళ్ళాను. అంతే!. అమె! 'మహాలక్ష్మి' పై పూర్తిగా తెల్ల బట్ట కప్పివుంది. ప్రక్కన ఆమె తల్లి. ఒక య్య కుడు బావ అయ్యుండొచ్చు రోదిస్తూ అగుపించా. అమె ఇక లేదు. నా కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. ఇక అమె కథ ముగిసింది' ఇంక అంతే. ఈ పాపిష్టి కలం అంతకంటె ఇంకేమి వ్రాయలేక టూంది!.

★